# ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి**

సోమవారం ఐటిడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలోని ఏఆర్ఓలు, ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎఫ్ఎస్టి టీమ్లు, ఎస్ ఎస్ టి టీంలు, వి ఎస్ టి టీంలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ సిబ్బందితో ఎన్నికల ఏర్పాట్లు, అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిగతా 2 లో..




2లో




# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 30 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 5





అనుమతులు లేకుండా కొనసాగుతున్న వైనం...!

బంగారం తనఖా పెట్టిన గడువు దాటితే ఇబ్బందులే

ముక్కుపిండి మరి అక్రమ వసూళ్లు....!

డబ్బులు ఉన్నా కానీ బంగారం ఇవ్వకుండా వేధింపులు..?

అధికారులు దృష్టి సారిస్తే బహిర్గతం కానున్న మరెన్నో నిజాలు...!



2 లో

## జోరుగా...

# మనీ లాండరింగ్ దందా..!

**ఇల్లందు, ప్రజాజ్యోతి**

ఏదైనా వ్యాపారం చేయాలంటే తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధన ప్రకారం అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఇల్లందులో మాత్రం నిబంధనలను తుంగలో తొక్కి జోరుగా మనీ లాండరింగ్ దందా కొనసాగుతుంది. అసలు వీరికి ఎలాంటి అనుమతులు లేకున్నా అడిగే వారెవ్వరూ లేరనే ధీమాలో ఈ చీకటి దందాకు తెరలేపినట్లు స్పష్టమవుతుంది. నిబంధన ప్రకారం మనీ లాండరింగ్ వ్యాపారం చేయాలంటే పోస్ట్ ఆఫీస్ లో కొంత నగదు డిపాజిట్ చేసి ఆదాయపు పన్ను శాఖకు చెల్లించే రిటర్న్స్ ను జత చేసి ఆధార్, పాన్ కార్డుతో పాటు సదరు వ్యక్తికి సంబంధించిన బ్యాంక్ స్టేట్ మెంట్ తో కలిపి మీసేవా కేంద్రంలోనైనా నేరుగానైన తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వవలసి ఉంటుంది. స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి జిల్లా రెవెన్యూ కార్యాలయానికి సదరు వ్యక్తి సమర్పించిన పత్రాలు పంపుతారు. అక్కడి అధికారులు పరిశీలించి ప్రభుత్వ నిబంధన ప్రకారం మనీ లాండరింగ్ లైసెన్స్ మంజూరు చేయడం జరుగుతుంది.

# పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధం

**ఎన్నికల అధికారి ప్రియాంక అల**




2లో

# నేడు 'గూడే'నికి గులాబీ దళపతి

కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద రోడ్ షో, ప్రసంగం

రాత్రికి పాల్వంచలో పార్టీ అధినేత బస

హాజరుకానున్న బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు




2లో

# ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం



(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ ప్రియాంక అలా మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌళిక వసతులు, దివ్యాంగుల కోసం చేసిన ఏర్పాట్లు, త్రాగు నీటి సౌకర్యం, విద్యుత్, టాయ్లెట్ సౌకర్యం ఉన్నదా లేదా పరిశీలించాలని అధికారులకు ఆదేశించారు. అధిక ఉష్ణోగ్రతల దృశ్య ప్రతి పోలింగ్ కేంద్రం ముందు విధిగా షామియానాలు మరియు త్రాగునీరు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని పరిస్థితులను ముందుగానే గమనిస్తూ, ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హకు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఎవరైనా అలసత్వాన్ని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పోలింగ్ రోజున ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు ఎన్ కోర్ యాప్‌లో ఎంట్రీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలింగ్ రోజువిధులు నిర్వహించే సిబ్బంది కి త్రాగునీరు, భోజనాల ఏర్పాట్లు అధికారులను ఆదేశించారు. పోలింగ్ అనంతరం నిర్దేశించిన రూట్ మ్యాప్ ద్వారా మాత్రమే ప్రిసైడింగ్ అధికారి పటిష్టమైన పోలీస్ బందోబస్తు మధ్య ఈవీఎంలను తరలించాలని అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జరుగుతున్న పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ముందుగా ఎన్నికల పోలింగ్ కేంద్రాలు నిర్వహించే పాఠశాలల్లో త్రాగునీరు, ఫ్యాన్లు తదితర మౌలిక సదుపాయాలను సత్వరమే పూర్తి చేసి నివేదికలను అందించాలని కలెక్టర్ అధికారులనుఆదేశించారు. కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందన, ఎస్పీ రోహిత్ రాజ్, ఆర్డీవోలు మధు, దామోదర్, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా మనీ లాండరింగ్ దందా...!

**ఇల్లందు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి**

కానీ ఇల్లందులో మాత్రం ఇవేమీ లేకుండానే దర్జాగా మనీ లాండరింగ్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుండటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని ఇవ్వాల్సిన దానికంటే చాలా తక్కువ డబ్బులు ఇస్తున్నట్లు పక్కా సమాచారం. అంతేకాకుండా బంగారాన్ని తనఖా పెట్టే సమయంలో అధికంగా తరుగు తీయడమే కాకుండా ఎన్ని ఇన్ని నెలల్లో తిరిగి బంగారాన్ని తీసుకెళ్లాలని షరతులు విధించడంతో వేరే ప్రత్యామ్నాయ మార్గం లేక అంగీకరించడం జరుగుతున్నట్లు తెలుస్తుంది. నెల నెల సక్రమంగా వడ్డీ చెల్లించని పక్షంలో అధిక వడ్డీలు వేస్తూ ఇష్టానుసారంగా డబ్బులు బంగారాన్ని దండుకుంటున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఏదో ఒకరికి మనీ ల్యాండరింగ్ లైసెన్స్ ఉన్న యజమాని పేరు చెప్పి కొంతమంది ఈ చీకటి దందాకు తెరలేపారు. ఆర్థికంగా ఉన్న చాలామంది మని లాండరింగ్ దందాకు శ్రీకారం చుట్టారనేది వాస్తవం. సదరు వ్యక్తులు డబ్బులు అవసరం ఉండి తనఖా పెట్టిన బంగారం గడువు ముగిసిన తర్వాత డబ్బులు ఉన్నా కానీ తిరిగి ఇచ్చేందుకు సైతం వేధింపులకు గురి చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. నిబంధనకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇల్లందులో కొనసాగుతున్న ఈ మనీ లాండరింగ్ దందాపై సంబందిత అధికారులు దృష్టిసారిస్తే మరెన్నో నిజాలు బహిర్గతం కానున్నాయి. ఇలా నిబంధనలకు తుంగలో తొక్కి మనీ లాండరింగ్ దందా కొనసాగిస్తున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:**

ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు, ఓటర్ల సౌకర్యాలపై సోమవారం విలేకరుల సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ చివరి తేదీ, అనంతరం ఎన్నికల సంఘం ప్రకటించిన అభ్యర్థులు ఖమ్మం పార్లమెంటు పరిధిలో 35 మంది అభ్యర్థులు, మెహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 23 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. అని ఆమె తెలిపారు. జిల్లాలో 25-04-2024 వరకు మొత్తం ఓటర్లు 988238 కి గాను పురుషులు 4,79,626, మహిళా ఓటర్ లు 5,08550, ట్రాన్స్ జెండర్లు 62 మంది, ఎన్నారై ఓటర్లు 54 మంది మరియు సర్వీస్ ఓటర్లు 748 మంది ఉన్నారని ఆమె తెలిపారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు, వివి ప్యాడ్లు మొత్తం 1105 పోలింగ్ కేంద్రాలకు గాను ఇప్పటివరకు 1385 బ్యాలెట్ యూనిట్లను, 1385 కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాడ్లు 1551 కేటాయించడం జరిగిందని, ఇంకను 1931 యూనిట్ల కొరకు ఎన్నికల సంఘం కు అభ్యర్థులను పంపించినట్లు తెలిపారు. ఈవీఎం యూనిట్లు కేటాయించిన వెంటనే రాన్ డమైజేషన్ పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో మే 4 నుండి 6 వ తేదీ వరకు హెూమ్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని, జిల్లాలో 85 సంవత్సరాలు పైబడిన వారు 362 మంది, దివ్యాంగ ఓటర్లు 388 మంది మరియు ఏ వి ఈ ఎస్ ఓటర్లు 115 మంది ఉన్నారని దీనికిగాను 50 రూట్లల్లో 41 బృందాల ద్వారా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 25-04-2024 వరకు అసంబ్లీ ఎన్నికల తర్వాత మొత్తం 78890 ఎపిక్ కార్డ్స్ కొరకు దరఖాస్తులు అందాయని, దానిలో 77001 పంపిణీ చేశామని ఇంకా 1889 ఎ పిక్ కార్డులు రావలసి ఉన్నదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మోడల్ పోలింగ్ కేంద్రాలను మహిళ, దివ్యాంగుల మరియు యువత పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో ఇంకేందిరాల వద్ద 100% సీసీ కెమెరాలు మరియు వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్షంగా ఎన్నికల సరళని పరిశీలన చేయటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. జిల్లాలో సమస్య ఆత్మక పోలింగ్ స్టేషన్లను మొత్తం 169 ప్రదేశాలలో 207 పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ మరియు పటిష్టమైన బందోబస్తు ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందనికలెక్టర్ తెలిపారు. జిల్లాలోఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు మరియు రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేశామని మే 12వ తేదీ న అన్ని పోలింగ్ కేంద్రాలకు డిస్ట్రిబ్యూషన్ చేస్తామని ఆమె తెలిపారు. జిల్లాలో ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేశామని మే 4వ తేదీ నుండి 6 తేదీ వరకు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషన్స్ 1163 గాను ఏ పి ఓ లు 1163, ఓ పి ఓ లు 2326, మైక్రో అబ్జర్వర్ లు 240 మంది, పోలీస్ సిబ్బంది 2250 మరియు అదనపు సిబ్బంది 1037 మంది ఎన్నికల విధులకు కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. అధిక ఉష్ణోగ్రతల నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద షామియానా, త్రాగునీరు, మరుగుదొడ్లు, దివ్యాంగులకు వీల్ చైర్స్ ర్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం కొరకు పత్రికా ప్రకటన, పాంప్లెంట్లు, బ్యానర్లు తదితర అనుమతుల కొరకు ఎం సి ఎం సి కమిటీ ద్వారా ముందస్తు అనుమతులు పొందాలని ఆమె తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో డి వేణుగోపాల్, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు 'గూడే'నికి గులాబీ దళపతి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి**



పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రారంభించిన ప్రచారంలో భాగంగా ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం కొత్తగూడెం రానున్నారు. బస్సు యాత్ర ద్వారా వస్తున్న ఆయన.. మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రానికి చేరుకుంటారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రోడ్ షోలో ప్రసంగిస్తారు. గులాబీ దళపతి బస్సు యాత్ర, రోడ్ షోల విజయవంతం కోసం బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్ని ఏర్పాట్లూ చేశారు. బస్సు యాత్ర ద్వారా వైరా, ఏన్కూరు, జూలూరుపాడు, సుజాతనగర్ మీదుగా కొత్తగూడెం చేరుకోనున్న కేసీఆర్.. కొత్తగూడెం పట్టణంలో రోడ్ షోలో పాల్గొంటారు. పోస్టాఫీస్ సెంటర్, రైల్వే స్టేషన్ సెంటర్ మీదుగా ఈ రోడ్ షో కొనసాగుతుంది. అదేరోజు రాత్రి పాల్వంచ పట్టణంలో బస చేయనున్నారు. కాగా, గులాబీ బాస్ రోడ్ షోలో పాల్గొనేందుకు, ఆయన ప్రసంగాన్ని ఆసాంతం వినేందుకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు. ఈ బస్సు యాత్ర, రోడ్ షోలలో ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, రేగా కాంతారావు, హరిప్రియ, మెచ్చా నాగేశ్వరరావు, మదన్‌లాల్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ తదితర ముఖ్య నేతలు పాల్గొననున్నారు.

# కేంద్ర సాయుధ పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్

**కొత్తగూడెం, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:**




పార్లమెంటు- ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలు తమ ఓటు- హక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు- చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు తెలిపారు. ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ బైపాస్ నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు సెంట్రల్ పోలీస్ ఫోర్స్, స్థానిక పోలీసు సిబ్బంది కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలగకుండా పార్లమెంటు- ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు- చేస్తున్నట్లు- తెలిపారు. ముందస్తు ప్రణాళికతో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో కట్టు-దిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు- పేర్కొన్నారు. అందులో భాగంగానే సెంట్రల్ పోలీస్ ఫోర్స్, స్థానిక పోలీసు సిబ్బంది కలిసి పోలీసు కవాతును నిర్వహించినట్లు చెప్పారు. అక్రమ మద్యం, నగదు, కానుకల రవాణాను చెక్ పెట్టేందుకు చెక్ పోస్టుల ద్వారా నియంత్రించే చర్యలు చేపట్టినట్లు- తెలిపారు. నిర్భయంగా తమ ఓటు- హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు ,బ్లూకోల్ట్ బృందాలు నిరంతరం ప్రజలకు అందుబాటు-లో ఉంటూ విధులు నిర్వహిస్తున్నట్లు- పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపడు సీఐ ఇంద్రసేన రెడ్డి, చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్, లక్ష్మి దేవి పల్లి ఎస్సై రమణారెడ్డి, సుజాతనగర్ ఎస్సై జుబేధా, చంద్రుగొండ ఎస్సై రవి, జూలూరుపడు ఎస్సై జీవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# మైనారిటీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే







**ఇల్లందు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** ఇంటర్ ఫలితాలలో ఇల్లందు మైనారిటీ జూనియర్ బాలుర కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విద్యార్థులను అభినందించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎస్.కె. హఫీజ్ (466/470) మార్కులతో స్టేట్ మూడవ ర్యాంక్ సాధించడంతో ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురుకులాల్లో ఇంత మంచి ఫలితాలు రావడం గర్వాంగా ఉందన్నారు. ప్రతి పేద, మధ్య తరగతి మైనారిటీ, నాన్ మైనారిటీ ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ముదస్సార్ హుస్సేన్, కొండల్ రావు, అశోక్, సైదవాలి, సాదిక్, రేష్మ, శానవాజ్ , ప్రసాద్, గౌస్, చైతన్య, పీడీ నజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల ప్రచారం





**భద్రాచలం, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** ఎన్నికల ప్రచారంలో భాగంగా బోగాల శ్రీనివాసరెడ్డి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ భద్రాచలంలో ప్రతి సమస్యను ఎరిగిన వ్యక్తి, భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పార్లమెంట్ బరిలో ఉన్న పోరిక బలరాం నాయక్ ని, మన ప్రాంత సమస్యల గురించి, అభివృద్ధి కోసం ఆలోచించే వ్యక్తి బలరాం నాయక్ ని గెలిపించుకోవడం ద్వారానే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని, గతం లో ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి పనులు నియోజక వర్గంలో చేయటం జరిగిందని, ప్రజలందరూ తప్పనిసరిగా ఆలోచించి బలరాం నాయక్ కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. దేశంలో హింసాత్మక, మతపరమైన పాలన కొనసాగిస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వాన్ని, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎలా ప్రజల తరిమికొట్టారో, అదే విధంగా దేశంలో బిజెపిని తరిమికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరికీ సమన్యాయ పాలనా అందించడం కోసమే కాంగ్రెస్ పార్టీ ఐదు న్యాయాల మేనిఫెస్టోను ప్రజల ముందుకు తీసుకు వచ్చిందని, దేశ ప్రజలందరి మద్దతుతో ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని,తద్వారా రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలుపరిచిన విధంగానే దేశంలో ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ న్యాయమైన పాలన అందిస్తుందని ఆయన ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము,ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నెం రామిరెడ్డి, మహిళ కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి, కట్ట కళ్యాణి,పద్మప్రియ, ఎస్సీ సెల్,ఎస్టీ సెల్, మహిళా కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చర్యల పై పోరాడాలి






**ఇల్లందు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** కేంద్రంలో మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలపై పోరాడాలని తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జే.సీతారామయ్య, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి యండి. రాసుద్దిన్ పిలుపునిచ్చారు. సోమవారం 138వ మేడే గోడపత్రికను ఇల్లందు మండలంలో పెంకు ఫ్యాక్టరీ, బొజ్జాయిగూడెం లలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 8 గంటల పనిదినం కోసం చికాగో కార్మికులు చేసిన వీరోచిత పోరాటం, వేతనాల పెంపుదల, కార్మిక హక్కుల సాధన కోసం ప్రపంచవ్యాప్తంగా జరిగిన పోరాటాలను గుర్తు చేశారు. ప్రపంచ కార్మికవర్గ పోరాట దినోత్సవమైన మేడేను అమరుల స్ఫూర్తితో జరపాలని పిలుపునిచ్చారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఏపూరి వీరభద్రం, జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస్, ఆర్. ఉమా, మూతి రాంబాబు, సనప రాంబాబు, లక్ష్మయ్య, శ్రీనివాస్, పాష, సాంబ, అధినారాయణ, మహేందర్, సాయి పాల్గొన్నారు.

## 138వ మేడేను జయప్రదం చేయండి

**ఇల్లందు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** 138వ మేడేను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధానకార్యదర్శి కొక్కుసారంగపాణి కోరారు. సోమవారం స్థానిక డి బ్లాక్ వద్ద వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాన్ని తీవ్రతరం చేస్తూ 138వ మేడేను జరపాలని పిలుపునిచ్చారు. కార్మికులను మతపరంగా విభజించే బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ ఇల్లందు బ్రాంచ్ అధ్యక్షులు పల్లి సుధాకర్ నాయకులు డి. నూనేశ్వరరావు, అజ్మద్ పాల్గొన్నారు.



## 23 లీటర్ల మద్యం పట్టివేత



**టేకులపల్లి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** ఎన్నికల కోడ్ నియమావళికి విరుద్ధంగా అక్రమంగా బెల్టుషాపులో నిల్వ ఉంచిన 23 లీటర్ల లిక్విడ్ సీసాల మద్యాన్ని సోమవారం ఎఫ్ఎస్ఈ 5 టీం అధికారిణి వాసవి రాణి పట్టుకున్నారు. మండలం కోయగూడెం గ్రామానికి చెందిన పత్తి నరేష్, పత్తి రమాదేవి బెల్టుషాపుల్లో నిల్వ ఉంచిన మద్యాన్ని పట్టుకున్నట్లు ఎఫ్ఎస్టి టీం అధికారులు తెలిపారు.

## ఆటోను ఢీకొన్న లారీ

– ఐదుగురికి గాయాలు



**టేకులపల్లి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** మండలంలోని తడికలపూడి క్రాస్ రోడ్ వద్ద ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న 5గురికి గాయలైన ఘటన సోమవారం జరిగింది. గాయాలైన వారిని 108 అంబులెన్స్‌లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు టేకులపల్లి ఎస్సై షేక్ సయ్యద్ రవూఫ్ తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**అశ్వారావుపేట, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు సోమవారం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్థానిక పాత్రికేయుడు(టివి9) కొల్లి రవికిరణ్ కుమార్తెల ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్ని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం మండలంలోని శుభకార్యాలు ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమాలలో ఆయన వెంట ఎంపీపీ జల్లిపల్లి శ్రీ రామమూర్తి, పార్టీ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ, మందపాటి రాజమోహన్ రెడ్డి దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా మోటూరి మోహన్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు కేసీఆర్



**అశ్వారావుపేట, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** తెలంగాణ బాపు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ నేడు జిల్లా కేంద్రానికి రానున్న నేపథ్యంలో అశ్వారావుపేట మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలుకుదామని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ మూర్తి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్త గూడెం జిల్లా కేంద్రంలో రోడ్ షో, కార్నర్ మీటింగ్ ఉంటుందని, ఈ కార్య క్రమానికి మండల నాయకులు ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఓటు ప్రతి ఒక్కరి వజ్రాయుధం








**ఇల్లందు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:**
ఓటు ప్రతి ఒక్కరి వజ్రాయుధమని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సోమవారం ఇల్లందు పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పూర్తి అయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు రాజకీయ పార్టీలు సైతం సహకారించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ టి. కరుణాకర్, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీకి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్థానం లేదు

- రఘురామ్ రెడ్డి గెలుపు ఖాయం
- కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు శ్రమించాలి
- బూత్ కమిటీ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా




**కొత్తగూడెం క్రైమ్ ఏప్రిల్ 29 ప్రజాజ్యోతి:**
మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ మరోసారి గద్దెనెక్కేందుకు కుంట్ర చేస్తున్న బిజెపికి తెలంగాణలోనూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ స్థానంలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ మీటింగ్ హాల్లో సోమవారం జరిగిన కొత్తగూడెం పట్టణ బూత్ కమిటీ సభ్యులు, భాద్యుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల పొత్తును జనం ఆదరిస్తున్నారని, కాంగ్రెస్, కమ్యూనిస్టులవైపే జిల్లా ప్రజానీకం ఉన్నారని ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని, అవే ఫలితాలు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పునరావృతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీది ఈడీ, ఐటి, కార్పొరేట్ శక్తుల బలమని ఇండియా కూటమిది ప్రజా బలమన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, వేర్వేరుగా పోటీ చేస్తున్నప్పటికీ వారి మధ్య అంతర్గ ఒప్పందం కుదిరిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గద్దెనెక్కితేనే పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపుకోసం సిపిఐ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, బిజెపి, బిఆర్ఎస్ ఫైఫల్యాలని ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యుల కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయకుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్

**జూలూరుపాడు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి**
జూలూరుపాడు మండలాల్లో పలు వివాహ వేడుకల్లో వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ సోమవారం హాజరయ్యారు. ముందుగా జూలూరుపాడు మండల పరిధిలోని అన్నారుపాడు మరియు వెంగన్నపాలెం గ్రామాల్లో నూతన వధూవరులు రోజాబి సైదులు బీ నీలనాగేంద్రబాబు ల వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి , శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చావా వేంకట్ రామారావు మాజీ ఎంపీపీ మూడ్ చిట్టిబాబు మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుద్దుకూరి నాగేశ్వరరావు నిమ్మటూరి




కనకయ్య హనుమంతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ మళోత్ నరసింహారావు పాల్గొన్నారు.

# పాల్వంచ వాసికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

**పాల్వంచ, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:**
పాల్వంచ మండల పరిధి రంగాపురం గ్రామానికి చెందిన బానోత్ రవి నాయక్ కు తెలుగు సాంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఆదివారం హైదరాబాద్ లో తెలుగు సాంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ వారు త్యాగరాయ గాన సభలో పలు రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి వారికి గౌరవ డాక్టరేట్ లను అందజేశారు. ఇందులో భాగంగా గత 25 ఏళ్లుగా సినీ, జానపద గేయాలు పాడు తూ అందరి మన్ననలు పొందుతున్న బానోతు రవి నాయక్ కు తెలుగు సాహితి బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ చైర్మన్ గౌరీ శంకర్, ప్రముఖ హాస్యనటుడు జబర్దస్త్ అప్పారావు లు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. రవి నాయక్ మాట్లాడుతూ..డాక్టరేట్ అనేది తన చిన్ననాటి నుండి ఉన్న కళ అని అన్నారు. ఆ కళ నెరవేర్చుకోవడానికి ఎంతగానో కృషి చేశానని, ఈనాడు డాక్టరేట్ ఇలా అందుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.



# వాడవాడల మేడే ఘనంగా నిర్వహించాలి




**ఇల్లందు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:**
138వ మేడేను వాడవాడల మేడే ఘనంగా నిర్వహించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి కోరారు. సోమవారం ఇల్లందు బిల్డింగ్ వర్క ర్స్ అడ్డా వద్ద మేడే జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2024 మేడే ప్రాధాన్యత సంతరించుకుందని, రాబోయే ఎన్నికల్లో కార్మిక వర్గం కార్మిక, కర్షక వ్యతిరేక మతోన్మాద విధానాలు అవలంబిస్తున్న బిజెపి ఓటు వేయకుండా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వాదులకు ఓటు వేయాలని సిఐటియు రాష్ట్ర వ్యాప్తంగా బిజెపిని నిలువరించడానికి బలమైన శక్తి ఉన్న వారిని గెలిపించాలన్నారు. సిఐటియు నిర్ణయించే వారికి ఓటేసి గెలిపించడం ద్వారా కార్మిక హక్కుల్ని రక్షించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, కామ నాగరాజు, మన్యం మోహన్ రావు, మహమూద్, వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ రోడ్ షోను జయప్రదం చేయండి



**ఇల్లందు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:**
పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ యంపి అభ్యర్థి మాలోత్ కవితలు విజయాన్ని కాంక్షిస్తూ మే 1న మహబూబాబాద్ కు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో కు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ కోరారు. సోమవారం ఇల్లందు మండలంలోని మర్రిగూడెం, కొమరారం, పొలారం, బోయితండా, మాణిక్యారం, మసీవాగు, రొంపేడు, మిట్టపల్లి, పోచారం తండా, మామిడి గూడెం గ్రామ పంచాయితీలలో బిఆర్ఎస్ నేతల ను కలిసి కేసిఆర్ రోడ్ షో జయప్రదం చేసేందుకు తీసుకోవాలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. మండల అధ్యక్షుడు శీలం రమేష్, ఇల్లందు మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, నాయకులు హనుమా నాయక్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పాల్వంచ, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:**
పాల్వంచ పట్టణంలోని గట్టాయిగూడెం ప్రభుత్వ పాఠశాలలో 2004–05 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఇరవై సంవత్సరాల అనంతరం పాఠశాలలో పూర్వ విద్యార్థులందరూ కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని వారి, వారి ఫ్యామిలీ, పిల్లలతో సాయంత్రం వరకు ఆట పాటలతో గడిపారు. తమకు ప్రాథమిక విద్యను బోధించిన ఉపాధ్యాయులు శనగ రామచందర్ రావు, మాధవి, సలీం, భవానీ లను గౌరవించి ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక, పూర్వ విద్యార్థులు అబ్దుల్, అనీల్, అప్పలనాయుడు, సాయి, కిరణ్, ఉదయ్,శ్రీను, కుమార్, భవానీ, స్వాతి, మౌనిక, జ్యోతి, పావని, విశాల, రోజా రాణి, శైలజ, హిమవర్షిణి, రంజని, ముత్యావతి, అనూష్, శరణ్య పాల్గొన్నారు.

## ప్రిసెండింగ్ అధికారులకు ఈవీఎం పై అవగాహన ఉండాలి: కలెక్టర్ ప్రియాంక అల





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** సోమవారం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం లో ఉన్న ఈవీఎం గోడౌను పరిశీలించారు. ఎన్నికల సిబ్బంది శిక్షణలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు, వివి ప్యాడ్స్ ను కేటాయించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో విధులు నిర్వహించే ప్రిసెండింగ్ అధికారులు, సహాయ ప్రిసెండింగ్ అధికారులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల(ఈవీఎం)పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సిబ్బంది ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్ల గురించి తెలుసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్, కౌంటింగ్ వంటి ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి, శిక్షణ సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పొరపాట్లు జరిగితే చర్యలు తీవ్రస్థాయిలో ఉంటాయన్నారు. ఈవీఎంలు, వీవీప్యాట్లపై సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఏదేని సమస్య తలెత్తిన యెడల తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన అవసరం అని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, తాసిల్దార్ పుల్లయ్య, ఎలక్షన్ సెల్ డిప్యూటీ తాసిల్దార్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సహాయక సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య కారణాలతో మరణించిన పోలీసుల కుటుంబాలకు చెక్కులు అందజేత





**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన ఏఎస్సై బి.కృష్ణ కుటుంబానికి చేయూత ఫండ్ 1,00,000/-(లక్ష) రూపాయలు, కొమరారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎం. సైదేశ్వరరావు కుటుంబానికి భద్రతా ఎక్స్గ్రేషియా నగదు 8,00,000/-(08 లక్షలు) రూపాయలు, కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు కాలువలో పడి ప్రాణాలు కోల్పోయిన హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీదేవి కుటుంబానికి భద్రతా ఎక్స్గ్రేషియా నగదు 8,00,000/-(08 లక్షలు) రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మరణించిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యుల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమను సంప్రదించాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి వారికి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగా తన అందేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ మధు తదితరులు పాల్గొన్నారు.

# బస్సుయాత్రను విజయవంతం చేయండి

**- కొత్తగూడెం జిల్లా రోడ్ షోలకు వేలాదిగా తరలి రండి**

**-మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చావా వెంకట రామారావు**



**జూలూరుపాడు, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి**

తెలంగాణ సారథి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సుయాత్రను విజయవంతం చేయాలని మాజీ జూలూరుపాడు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు పిలుపునిచ్చారు. ఈ నెల 30, తేదీ కొత్తగూడెం జిల్లాలో నిర్వహించనున్న రోడ్షోలకు ఆయా జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం 14 ఏళ్లపాటు మహోద్యమాన్ని నడిపిన రథసారథి కేసీఆర్ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను సాకారం చేశారని, పదేళ్లపాటు అద్భుత పాలన అందించారని గుర్తుచేశారు. అయితే, అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ నాయకుల మోసపు వాగ్దానాలకు ప్రజలు కొంత గందరగోళానికి గురి కావడంతో అధికార మార్పిడి జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చకపోవడంతో ఆ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు, తీవ్ర కరువు పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సుయాత్ర చేపట్టారని వివరించారు.

ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ అధినేత బయలు దేరారని, మంగళవారం కొత్తగూడెం, జిల్లాలో రోడ్షోల్లో ఆయన ప్రసంగించనున్నారని వివరిం చారు. ఈ బస్సుయాత్రను, రోడ్షోను జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

## ప్రపంచ కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించండి

**గుండాల, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి**

ప్రపంచ కార్మిక దినోత్సవం138వ మేడే ను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సీతారాములు, అరేం నరేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ముద్రించిన మేడే పోస్టర్ ను ఆవిష్కరణ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో అనేక రకాలైన ప్రభుత్వ సంస్థలు ఎల్ఐసి, ఎయిర్ పోర్టులు, ఓడరేవులు, రోడ్డు మార్గాలను ప్రైవేట్ కంపెనీలైన ఆదాని, అంబానీ తదితర కుబేరులకు అప్పనంగా కట్టబెట్టిందని, ఈ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులను రోడ్డుపాలు చేసిందని విమర్శించారు. అనేక పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి కార్మికులకు తీరని ద్రోహం చేసిందని అన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ ఆర్ఎస్ఎస్, బిజెపి అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పర్శకరవి, ఈసం కృష్ణన్న, గడ్డం లాలయ్య, పాయం ఎల్లన్న, ఎట్టి గాదెయ్య, కల్తి నరసన్న గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు చింత నరసన్న, మెంతిని నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది తప్పనిసరిగా శిక్షణకు హాజరు కావాలి కలెక్టర్ ప్రియాంక అల




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పోలింగ్ సిబ్బంది శిక్షణ నిమిత్తం కొత్తగూడెం, అశ్వారావుపేట పిఓ, ఏపిఓ, ఓపిఓలు 30-04-24, 01-05-24, 02-05-24, 03-05-24 తేదీలలో ఖమ్మం పట్టణంలోని ఎస్ఆర్ బిజిఎన్ఆర్ కాలేజీలో శిక్షణకు హాజరు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా ఓ ప్రకటనలో తెలిపారు. శిక్షణకు కేటాయించిన తేదీలలో ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని సిబ్బంది ఎవరికీ కేటాయించిన తేదీలలో వారు తప్పనిసరిగా శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాల్సిందేన న్నారు. భద్రాచలం ఇల్లందు పిఓ, ఏపిఓలు 30-04-24, 01-05-24 పినపాక పిఓ, ఏపీవోలు 01-05-24, 02-05-24 తేదీలలో గత అసెంబ్లీ ఎన్నికల్లో శిక్షణ ఇచ్చిన శిక్షణ కేంద్రాలలో శిక్షణకు హాజరు కావాలని తెలియజేశారు. ఎన్నికలలో విధులకు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు.

## బస్సుయాత్రను విజయవంతం చేయండి

**- జిల్లా రోడ్ షోలకు వేలాదిగా తరలి రండి**

**- జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** తెలంగాణ సారథి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సుయాత్రను విజయ వంతం చేయాలని బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పిలుపు నిచ్చారు. ఈ నెల 30, తేదీ కొత్తగూడెం జిల్లాలో నిర్వహించనున్న రోడ్షో లకు ఆయా జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం 14 ఏళ్లపాటు మహోద్యమాన్ని నడిపిన రథసారథి కేసీఆర్ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను సాకారం చేశారని, పదేళ్లపాటు అద్భుత పాలన అందిం చారని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ నాయకుల మోసపు వాగ్దానాలకు ప్రజలు కొంత గందరగోళానికి గురి కావడంతో అధి కార మార్పిడి జరిగిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను కాంగ్రెస్ నెరవేర్చకపోవడంతో ఆ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు, తీవ్ర కరువు పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీ ఆర్ బస్సు యాత్ర చేపట్టారని వివరించారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ అధినేత బయలుదేరారని, మంగళ వారం కొత్తగూడెం, జిల్లాలో రోడ్షోల్లో ఆయన ప్రసంగించనున్నారని వివరించారు. ఈ బస్సుయాత్రను, రోడ్షోను జిల్లా ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

## బలరాం నాయక్ గెలుపునకు కృషి చేయాలి



**టేకులపల్లి, ఏప్రిల్ 29, ప్రజాజ్యోతి:** పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ యంపి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ కమిటీ చైర్మన్ ఏలూరు కోటేశ్వరరావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ కొత్తగూడెం డివిజన్ అధ్యక్షుడు కొమరం చిట్టిబాబులు కోరారు. సోమవారం మండలంలో గంగారం ఉమ్మడి పంచాయతీ మెల్లమడుగు గ్రామంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతొని చేలక మాజీ సర్పంచ్ ఈసం నీలమయ్య, పార్లమెంటు ఎన్నికల కమిటి సభ్యులు మాలోత్ హేమల నాయక్, కిసాన్ కమిటీ సభ్యులు యు. లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.